ఈ కొండనో వాగు ఆ కొండనో వాగు.
రెండు వాగులు కలియు ప్రేమక్షేత్రంబేది?

-అడవి బాపిరాజు



# లండన్ చందమామ

పి.బి. జగన్నాయకి

ది గ్రేట్ బ్రిటన్. భారతదేశానికి వ్యాపారానికై వచ్చి, భారత దేశంలో స్థావరాలు ఏర్పరచుకుని, స్వదేశరాజులను లోబరచుకుని, సంస్థానాల ధనాన్ని తమ దేశానికి ఏర్పరచుకుని, అంతులేని అభివృద్ధిని సాధించి అగ్రరాజ్యంగా అసమానంగా వెలిగిపోతోంది.

ఆ బ్రిటన్ దేశంలో, సర్రేకౌంటీలో, వేబ్రిడ్జి వీధులలో వడివడిగా నడుస్తున్నాడు అశోక్. ధనవంతుల నివాసం వేబ్రిడ్జి. పెద్దపెద్ద ఉద్యోగాలు చేస్తున్నవారు, పెద్ద ఉద్యోగాలు చేసి విశ్రాంతి తీసుకుంటున్నవారు, ఆ వేబ్రిడ్జిలో విలాసవంతమైన భవనాల్లో నివసిస్తారు. అతిశుభ్రంగా ఉన్న వీధులలో, పచ్చని చెట్లమధ్య ఉన్న అందమైన గృహాలు రాజుల కాలంలో వజ్రాలు పొదిగిన బొమ్మరిళ్లలా మెరిసిపోతుంటాయి. ప్రతి ఇంటి ముందురంగు రంగుల గులాబీలు అరచేతి మందాన దోసిలికి సరిపడా విరబూసి ప్రకృతికి స్వాగతం చెపుతూ ఉంటాయి. ఇంటి కిటికీలకు వ్రేలాడే తెల్లటి పరదాలు తెల్లటి మబ్బుల్లా దూది పింజల్లా కనువిందుచేస్తాయి. ఆ వేబ్రిడ్జి వీధులలో నడుస్తూ ఉంటే రాజవీథుల్లో నడుస్తున్న అనుభూతి కలుగుతుంది. ఇంకా రాచరికపు విధానానికి స్వస్తి పలకని ఆ దేశపు రాజవంశం, ప్రజల మన్ననలను పొందుతూనే ఉంది.

ఆలోచిస్తూ నడుస్తున్నాడు అశోక్. అతని మనస్సులో అర్థంకాని ఆవేదన ఆవిరౌతోంది. అతని మనస్సులో ఉన్న జ్ఞాపకాలు, ఆకాశాన్నంటిన నక్షత్రాల్లా మెరుస్తున్నాయి. వేబ్రిడ్జి రైల్వేస్టేషన్‌లో రైలు దిగి ఇంటికి అడుగులు వేస్తున్నాడు అశోక్. అతనితోపాటు దిగిన ప్రయాణికులు వడివడిగా అడుగులు వేస్తూ ఇళ్లకు వెళ్లి పోతున్నారు. ప్రతిఒక్కరిలో ఆత్మవిశ్వాసం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. కష్టపడి పనిచేస్తున్నాం, ఫలితాన్ని పొందుతున్నాం అనే ధీమా ఆడవారిలో, మగవారిలో కూడా స్ఫుటంగా కనిపిస్తోంది. అశోక్ లండన్‌లో పెద్ద కంపెనీలో మంచిఉద్యోగం చేస్తున్నాడు. వేబ్రిడ్జిలో సొంతఇల్లు, కారు ఉన్నాయి అతనికి. అతని భార్య ఆర్తి సర్రేకౌంటీలో ఒక స్కూల్లో టీచరుగా పనిచేస్తోంది. ప్రతిరోజూ పిల్లలిద్దరినీ తీసుకుని కారులో స్కూలుకు వెళ్తుంది. మళ్లీ సాయంత్రం పిల్లలిద్దరినీ తీసుకుని ఇంటికి వస్తుంది. అశోక్‌కి కారు నడపడం కంటె అతివేగంగా ఏమాత్రం ఆలస్యంకాని రైలు ప్రయాణం అంటే ఇష్టం. వేగంగావెళ్లే రైలులోంచి ప్రకృతిని పరిశీలించటం అతను అభిమానించే విషయం. అందుకే ప్రతిరోజూ పొద్దున్నే తయారయి లంచ్ బాక్సు తీసుకుని రైల్లో ప్రయాణించి లండన్ వెళ్లి ఆఫీసుకాగానే మళ్లీ సాయంత్రం బయల్దేరి ఏడుగంటలకే ఇల్లు చేరుకుంటాడు.

బ్రిటన్‌లో సమ్మర్‌లో రాత్రి పదిగంటలవరకు చీకటిపడదు. తెల్లారి మూడుగంటలకే వెలుగువచ్చేస్తుంది. వెదర్ చాలా ఆహ్లాదంగా ఉంటుంది. పౌర్ణమి రోజుల్లో ఆకాశంలో చందమామ, వెలుగులు చిలకరిస్తాడు. అశోక్ బ్రిటన్‌లో ఉన్నా అతని అంతరంగం మాత్రం భారతదేశంలో విహరిస్తూనే ఉంటుంది. చిన్ననాటి జ్ఞాపకాలు అతన్ని ఉలిక్కిపడేలా చేస్తూనే ఉంటాయి. జమీందారుల వంశానికి చెందిన పెద్ద ఇల్లు. తండ్రి లేని తనని పెంచి పెద్ద చేసిన తల్లి. ఊరి చివర కొండమీద రామాలయం. ఆ కోవెల్లో ఆచారి గారమ్మాయి సీత, తను ముద్దుగా చందమామా అని పిల్చుకునే బాల్యస్నేహితురాలు. ఆ స్నేహితురాలిని మరిచిపోలేని అతని మనస్సు అనుక్షణం ఆవేదన అనుభవిస్తూనే ఉంది. వడివడిగా నడుస్తూ జేబులో చెయ్యిపెట్టగానే అమ్మ

రాసిన ఉత్తరం చేతికి తగిలింది. అందులో అన్ని వాక్యాలకన్నా ఆకర్షించే వాక్యం సీత మిమ్మల్నందరినీ అడిగానని చెప్పమంది. ఆ ఒక్క వాక్యం కోసం, అమ్మ ఉత్తరంకోసం మరీమరీ ఎదురుచూస్తాడు అశోక్.

అశోక్ తల్లి ఫోన్‌లో మాట్లాడటం కన్నా ఉత్తరాలు రాయటానికే ఎక్కువ ఆసక్తి చూపుతుంది. "ఫోన్‌లో మాట్లాడాలంటే నాకు ఇష్టముండదురా నాన్నా! నేను ఫోను చేయాలంటే భయంకూడానూ. ఫోను చేసినపుడు అవతలి వ్యక్తి ఏ మూడ్‌లో ఉంటారో తెలియదు. మామూలుగా ఉంటే బాగానే మాట్లాడతారు. చీకాకుగా ఉంటే అదోలా మాట్లాడతారు. అయినా, ఫోనులో ఎన్ని విషయాలని చెప్పుకోగలం? సమయానికి అన్నీ గుర్తుండవు కదా! అదే ఉత్తరం అయితే అన్ని విషయాలు రాసుకోవచ్చు. అవతలి వాళ్ల మనసు బాగున్నప్పుడే చదువుతారు. ఇష్టం లేకపోతే పక్కన పడేస్తారు" అంటుంది. తల్లిని తన దగ్గరకు వచ్చేయమని ఎన్నోసార్లు అడిగాడు అశోక్. ఆ ఊరినీ, ఆ ఇంటినీ వదిలి రానంటుంది ఆ తల్లి. అయినా అమ్మ వస్తే చందమామ గురించి ఎవరు రాస్తారు? అనుకుంటూ అశోక్ అపుడపుడు... వేబ్రిడ్జి లైబ్రరీలో మౌనంగా కూర్చుని చదువుకుంటున్న అశోక్‌తో పరిచయం పెంచుకుని లండనులో పుట్టి పెరిగిన తెలుగు వారమ్మాయి ఆర్తి, అశోక్ జీవితంలోకి నిశ్శబ్దంగా ప్రవేశించింది. అశోక్ తల్లి అభ్యంతరం చెప్పలేదు. కోడలిని నిండు మనసుతో ఆహ్వానించింది. చిన్ననాటి స్నేహితురాలు చందమామ ఇద్దర్నీ చూసి వెన్నెలంత చల్లగా నవ్వింది.

వేబ్రిడ్జి నుండి ఇంటికి పదినిముషాల నడక ప్రతిరోజూ పొద్దున్న సాయంత్రం చక్కటి వ్యాయామం అశోక్‌కి. ఇంటికి చేరాడు అశోక్. ఇంటి ముందున్న పచ్చటి గులాబీలు అశోక్‌ని చూసి సంతోషంగా తలలూపాయి. కాలింగ్ బెల్ కొట్టకుండానే చిరునవ్వుతో తలుపు తీసింది ఆర్తి. "డాడీ!" అంటూ తమ చిన్నారి చేతులతో తండ్రిని ఆనందంగా చుట్టేశారు పిల్లలు. అన్యమనస్కంగా అందరికీ "హలో" చెప్పాడు అశోక్.

"డాడీకి అలసటగా ఉంది! రండి హోం వర్క్ చేద్దురుగాని. ఈ లోపల డాడీ ఫ్రెష్ అయి వస్తారు" అంటూ పిల్లల్ని రీడింగ్ రూమ్‌లోకి పంపింది ఆర్తి.

ఫ్రెష్ అప్ అయి వచ్చిన అశోక్కి వేడివేడి కాఫీ అందించింది ఆర్తి. అన్యమనస్కంగా ఉన్న అతన్ని డిస్టర్బ్ చేయలేదు. కాస్సేపు కూర్చుని రిలాక్స్ అయ్యాక "బాగా ఆకలిగా ఉంది. వంట ఏం చేశావు?" అడిగాడు అశోక్

"మీ కిష్టమైనవే!" చిరునవ్వుతో సమాధానం చెప్పింది ఆర్తి.


'అవునా?' అన్నట్లు చూశాడు అశోక్.

అవునన్నట్లు అశోక్ దగ్గరగా వచ్చి నుదుటి మీద చల్లటి పెదవులతో ముద్దుపెట్టుకుంది ఆర్తి. ఆ ముద్దు అందుకున్న అశోక్ "థాంక్యూ" అన్నాడు ఆర్తి పైటకొంగులో తలదాచుకుంటూ.

అశోక్‌కీ, పిల్లలకీ మురిపిస్తూ కొసరికొసరి వడ్డించింది ఆర్తి. కడుపునిండా తిన్న పిల్లలు కంటినిండా నిద్రపోవటానికి బెడ్‌రూమ్‌లోకి దారి తీస్తూ తల్లికి తండ్రికి గుడ్‌నైట్ చెప్పారు ముద్దులతో.

ఆర్తి, అశోక్ ఇద్దరే మిగిలారు

"నిద్రవస్తోంది.



## శ్రీశ్రీ

(క్రీ.శ.1910-1983)

ధనికస్వామ్య దురాశాపిశాచికి బలియై అల్లాడుతున్న బడుగువర్గాల వాణిని వినిపింపచేసిన విప్లవకవి శ్రీశ్రీ. ఆధునిక ఆంధ్రకవితారంగంలో అభ్యుదయయుగానికి నాందీప్రస్తావన చేసిన మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావు. నూతనతరానికీ, యుగానికీ వైతాళికుడు. 1910 లో విశాఖపట్నంలో జననం, 1931లో పట్టభద్రులయ్యారు. కొంతకాలం పత్రికారంగంలో పనిచేశారు. ఆయన 1966 లో సోవియట్ లాండ్ నెహ్రూ అవార్డును పొంది, సోవియట్ యూనియన్ దర్శించారు. 1970లో వీరి షష్టిపూర్తి సందర్భంగా వీరు సంపూర్ణ సాహిత్యరచనలను ఆరు సంపుటాలుగా వెలువడ్డాయి.

తెలుగులో వినూత్న కవితాప్రయోగశీలి, అభ్యుదయకవితామార్గ ప్రవర్తకుడు, భావకవితాయుగంలో రచనకు ఉపక్రమించి, క్రమంగా భాషలో, వస్తువులో, ఛందస్సుల్లో కొత్త పంథాలకు నారు పోసి ఎందరికో మార్గదర్శకుడైన సత్కవి. 'మహాప్రస్థానం',మరో ప్రపంచం, చరమరాత్రి, ఖడ్గసృష్టి, అనంతం' మున్నగు రచనలు ఈయన ప్రతిభా పాండిత్యాలకూ, జీవితానుభవానికీ ప్రతీకలు. సమత్వం, మానవత్వం, స్వాతంత్ర్యం ఆయన కవితాలక్ష్యాలు.

నవతరానికి స్ఫూర్తినిచ్చిన మహాకవి శ్రీశ్రీ.



వడుకుంటాను" అంటూ లేచాడు అశోక్.

"అన్నం తిని నేనూ వడుకుంటాను" అంది ఆర్తి తనూ లేస్తూ.

ఆర్తి మాటలు విననట్లే బెడ్‌రూమ్‌లోకి వెళ్లి పరువులాంటి దుప్పటిని కప్పుకని విండోలోంచి ఆకాశంలోకి చూస్తూ మౌనంగా వడుకున్నాడు అశోక్. అన్యమనస్కంగా ఉన్న భర్తని గమనిస్తూనే అన్నం తిని వంట ఇంట్లో అన్ని వనులు చక్కబెట్టుకుని నైటీవేసుకుని అశోక్ వక్కన చేరింది ఆర్తి. అలవాటుగా అతని నోటికి లవంగం అందించింది. ఆమె రాకని గమనించనట్లే ఉండిపోయాడు అశోక్. విండో వరదాలు పూర్తిగా లాగి అద్దాల తలుపుల్లో నుంచి, గాలికి ఊగిసలాడుతున్న చెట్టు కొమ్మల్ని చూస్తూ "అమావాస్య రోజులు కదా, చందమామ లేదు. వెలుగూ లేదు" అంది ఆర్తి, అశోక్ ఛాతీ మీద చేతులలో రాస్తూ. వడుకునేటప్పుడు బనీను కూడా వేసుకునే అలవాటు లేని అతని ఛాతీ మీద ఉండీ లేనట్లున్న వెంట్రుకల్ని అల్లరిగా మునివంటితో లాగుతూ. ఆర్తి మాటలు చేతలు అశోక్‌ని కదిలించలేదు.

"ఊరి నుండి ఉత్తరం వచ్చిందా?" లాలనగా అడిగింది ఆర్తి.

"వూ" అంటూ ఆర్తికేసి చూశాడు అశోక్.

"చందమామ గుర్తుకు వచ్చిందా?"

ఆర్తి ప్రశ్నకు ఉలిక్కివడుతూ రెండుచేతులతో ఆర్తిని దగ్గరకు తీసుకుని ఛాతీకి అదుముకున్నాడు.

"థాంక్యూ!" అంది ఆర్తి అతని ఛాతీలో ఒదిగిపోతూ.

"నీకు తెలుసా?" ఆర్తిచెవుల్లో పెదిమలు కదిలిస్తూ గుసగుసగా అడిగాడు అశోక్.

"ఊ" అశోక్ వక్షంలో పెదవులు కదిపింది ఆర్తి.

"నీకేమనిపించలేదా?"

"లేదు. నేను కావాలని మిమ్మల్ని చేరుకున్నాను. మిమ్మల్ని మీలా మాత్రమే ఒకసారి మీరు లైబ్రరీ లోంచి వెళుతూ ఉంటే మీ చేతిలో ఉన్న పుస్తకం లోంచి మీ అమ్మగారు రాసిన ఉత్తరం జారిపడింది. తప్పని తెలిసినా మిమ్మల్ని తెలుసుకోవటం కోసం ఆ ఉత్తరం చదివాను. 'చందమామ నిన్ను అడిగినట్లు చెప్పమంది' అన్న వాక్యం, మీరు అండర్‌లైన్ చేశారు. కొద్దిగా అర్థం చేసుకున్నాను. మళ్లీ మీరు ఉత్తరం కోసం వడివడిగా రావటం, నేనిచ్చిన ఉత్తరాన్ని అపురూపంగా అందుకోవటం గమనించాక మిమ్మల్నే భర్తగా పొందాలనుకున్నాను. తల్లినీ, చెలినీ అపురూపంగా చూసుకునే మీ సున్నితమనస్తత్వం నన్నాకర్షించింది. భార్యను కూడా అంతే అపురూపంగా అభిమానిస్తారని మీకు దగ్గరయ్యాను."

"ఆచారాలు, సంప్రదాయాలు అలవాట్లు అంటూ చందమామ నన్ను అంత దూరంలోనే ఉంచింది. పైగా ఆ పిచ్చిదానికి తండ్రి అంటే వివరీతమైన మమకారం. తండ్రి మాటను కాదనలేదు. తండ్రి మనస్సు కష్ట పెట్టలేదు. అందుకే నా మీద ఆశలు పెంచుకోలేదు. చిన్నప్పటి నుంచి నా ఇష్టం వచ్చినరీతిలో పెరిగిన నేను చందమామ మాటలకీ, చేతలకీ అడ్డు చెప్పలేకపోయేవాణ్ని. వయస్సు వచ్చినప్పటినుంచీ ఆమెతో జీవితం పంచుకోవాలని ఆశపడ్డాను. తనతో ఎన్ని జ్ఞాపకాలో తెలుసా? పోటీపడి పొగడపూలు ఏరి దండ గుచ్చి రాములవారి మెడలో వేయడం... స్నేహితులంతా వెక్కిరిస్తున్నా, స్కూలు నుంచి రాగానే కొండమెట్లు ఎక్కి, చందమామతో ఆటలాడటం... సీత ఎంత బాగా పాడేదో! భాగవతంలో శ్లోకాలు ఎంత బాగా పాడేదో, సినిమా పాటలు , లలితగీతాలు అంత మధురంగానూ పాడేది! ఒకసారి ఏమైందో తెలుసా? ఉన్నట్లుండి తనని తాటాకుల చాప మీద కూర్చోపెట్టారు. అమ్మే పెద్ద దిక్కుగా ఉండి తల్లి లేని సీతకు దగ్గరుండి పేరంటం జరిపించింది. అమ్మ నన్ను ఆ చుట్టువక్కలకి రానీయలేదు. అమ్మ పెట్టిన చిమ్మిలి నాకు సరిపోలేదు. తన దగ్గరున్నది ఇమ్మని దొంగతనంగా వెళ్లి సీతను అడిగాను. 'ముట్టుకోకూడదు ఇవ్వను' అంది. నేను నగం తిన్న నా చిమ్మిలి ఉండను సీతమీదకు గిరాటేశాను. నా కోపానికి వకవక నవ్వింది చందమామ. అమ్మ మీద కోపం వచ్చి ఇంట్లో

అన్నం తినకుండా కొండ మీదకి వెళ్తే అప్పటికప్పుడు వండి వేడివేడి అన్నంలో నెయ్యి వేసి, పెసరపచ్చడి కలిపి నోట్లో ముద్దలు పెట్టేది. చదువు అయ్యాక ఉద్యోగం కోసం ఇక్కడికి వచ్చేటపుడు నా చేతిని పట్టుకోబోయి ఆగిపోయింది. 'నువ్వే నన్ను ముట్టుకోవద్దని అన్నావు. నేనెపుడూ అనలేదు' అన్నాను! అపుడు సీత కళ్లల్లో కనిపించిన తడి ఇప్పటికీ నాకు గుర్తే!" ఇలా అశోక్ పెదవులు ఆర్తిచెవుల్లో గుసగుసలాడుతూనే ఉన్నాయి.

"అన్నీ గుర్తుతెచ్చుకుంటూ, ఆ చందమామని తల్చుకుంటూ ఈ చందమామని పట్టించుకోకపోతే ఎలా చెప్పండి? చిన్న జీవితం ఇది. ఎన్నో బంధాలూ, అభిమానాలూ మనుషుల్ని కట్టి పడేస్తాయి. కొన్ని జ్ఞాపకాలు ముళ్లల్లా గుచ్చుకుంటే మరికొన్ని జ్ఞాపకాలు పూరేకుల్లా మనస్సుని మత్తెక్కిస్తాయి. జీవితం జీవించటానికి కాదా? మనం సంతోషంగా ఉంటూ ఇతరుల్ని ఆహ్లాదపరచాలి. ప్రకృతి చూడండి, గ్రీష్మానికి ఎండినట్లవుతుంది. వసంతానికి చిగురిస్తుంది. హేమంతానికి పూలు పూస్తుంది. శరదృతువులో వెలుగునిస్తుంది. చలికి ముడుచుకుపోతుంది. సూర్యుడు చూడండి, విసుగు లేకుండా వెలుగునీ, వేడినీ ఇస్తూనే ఉన్నాడు.

"చందమామ కళలు తగ్గినా మళ్లీ జీవం నింపుకుని వెన్నెలనీ, వెచ్చదనాన్నీ ఇస్తూనే ఉంది. మనం ప్రకృతిలోంచి పుట్టాం. ప్రకృతిలో బతుకుతున్నాం. ప్రకృతి నుండి నేర్చుకుంటున్నాం. మీరలా అన్యమనస్కంగా ఉండకండి, నాకు బాగుండదు. మనం ఇండియా వెళ్తాం, అమ్మని చూస్తాం, ఆమె అభిమానంలో తడుస్తాం, కొండెక్కి కోవెలకెళ్తాం, సీతను చూస్తాం, భార్యాపిల్లలతో సంతోషంగా ఉన్న మిమ్మల్ని చూసిన సీత కళ్లల్లో కనిపించే వెలుగును చూస్తాం. ఆ వెలుగే కదా ఆమెకు తృప్తి నిచ్చేది! సీతనూ, ఆమె భర్తనూ, పిల్లల్నీ, వారి నీడలో విశ్రాంతి తీసుకుంటున్న ఆచారిగారినీ చూడగానే కలిగే ఆనందాన్ని అనుభవించాలని మీకు అనిపించటంలేదా? ఆ వెచ్చటి అనుభూతుల కోసమే మనం ప్రకృతిలా స్పందిస్తూ నిత్యనూతనంగా జీవించాలి"

ఆర్తి హృదయం లోంచి వస్తున్న అక్షరాలు, ఆమె పెదవుల కదలికతో అశోక్ ఛాతీ మీద ఆడుకున్నాయి. ఆర్తి మాటలకు అర్థంకాని అనుభూతిని పొందుతూ, మాటలు రానివాడిలా ఉండిపోయాడు అశోక్. తన తల మీద అతని చేతుల కదలిక తనతో మాట్లాడుతున్న అనుభూతిని పొందింది ఆర్తి.

"ఇంక పడుకోండి. ఇవాళస్కూల్లో వర్క్ ఎక్కువగా ఉంది. పిల్లలు కూడా ఇంటికి రాగానే పేచీపెట్టారు. ఇంక మిమ్మల్ని బుజ్జగించేటప్పటికి అలసట వచ్చేసింది" అంది ఆర్తి. అశోక్ ఛాతీ మీద నుంచి తల తీసుకుంటూ తనను చుట్టిన అతని చేతుల్ని వదిలించుకుంటూ, ఒళ్లు విరుచుకొని పక్కకు తిరిగే ప్రయత్నం చేస్తూ.

"నాకు అలసటగా లేదు" అన్నాడు అశోక్ ఆర్తిని అటువైపు తిరగకుండా ఆపుతూ.

"అలా అయితే, రేపు ఆలస్యంగా నిద్రలేస్తే లంచ్ బాక్సు ఉండదు" అల్లరిగా అంది ఆర్తి.

"ఈ డిన్నర్ రేపటి లంచ్‌కి కూడా గుర్తు పెట్టుకుంటాను" అంతకంటె అల్లరిగా అంటూ ఆర్తిని చుట్టేశాడు అశోక్. ■


**Mfrs. of Commercial Kitchen, Bakery & Food Processing Equipments**




**OUR NEW RANGE IN STAINLESS STEEL**

☆ Railings ☆ Gates ☆ Grills ☆ Doors ☆ Furniture for :
Office☆ Hospitals ☆ Garden ☆ Hotels
☆ Play Equipments ☆ Industrial Canteens

Display Cabinets - Hot Cabinets - Cold Cabinets - Counters - Ice Creame Cabinets - Deepfriezers- Chicken griller - Tandoori Stall - N.V. Parcel Counters

☆ Steam Cooking Range ☆ Bakery Equipments ☆ Gas Cooking Range
☆ Diesel Fired Range ☆ Smokeless Fire Wood Cooking System
☆ Ice Crushers ☆ Trolleys ☆ Counters ☆ Bar-Be-Que ☆ Bar Counters
☆ Plate & Glass Washers ☆ Kitchen Exhaust and Ventilation System

HCE ® **HINDUSTHAN CATERING EQUIPMENTS**

D.No. 26-23-150, Vellampeta, Visakhapatnam - 530 001
Ph : (W) 560142, (O) 566162 visit : www.hcequipments.com
e-mail : info@hcequipments.com

KEERTIKAAR